నారాయణా.. ఏమిటిది..!

అనంతపురం మే 14 (ప్రభ న్యూస్ బ్యూరో) అనంతపురం నగరంలో నారాయణ విద్యాసంస్థలకు సంబంధించి ఇంటర్మీడియట్ కోసం రెండు హాస్టళ్లు, మూడు డే స్కాలర్ కాలేజీలను నిర్వహిస్తోంది. ఇందులో అమ్మాయిలకు అబ్బాయిలకు విడివిడిగా హాస్టల్ సదుపాయాలు ఉన్నాయి. అమ్మాయిల క్యాంపస్ లో 2,670 మంది విద్యార్థులు గత సంవత్సరం ఉన్నారు. సెకండ్ ఇయర్ పూర్తయిన వారు బయటకు పోగా, ఈ సంవత్సరం మొదటి సంవత్సరం అడ్మిషన్లను ముందుగానే పోటీపడి ప్రారంభించారు. సీట్లు తక్కువగా ఉన్నాయని డిమాండ్ క్రియేట్ చేయడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఇక్కడ చేరేందుకు వస్తున్నారు. అబ్బాయిల హాస్టల్ లో 2000 మంది దాకా గడిచిన సంవత్సరం ఉండగా, ఈ సంవత్సరం ఇప్పటికే 600 పైగా అడ్మిషన్లు పూర్తయ్యాయని చెబుతున్నారు. డే స్కాలర్లకు సంబంధించి 1300 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. కొత్తగా ఈ సంవత్సరం మరో 1500 మందిని చేర్చుకునేందుకు అడ్మిషన్ల ప్రక్రియ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. లోగుట్టుగా జరుగుతున్న ఈ వ్యవహారం పట్ల విద్యాశాఖ చూసి చూడనట్లు ఉంటుందని ఆరోపణలు వస్తున్నాయి. హాస్టల్లో ఉన్న విద్యార్థులకు అడ్మిషన్ ఫీజు 5500 రూపాయలు వసూలు చేస్తున్నారు. డే స్కాలర్ కోసం 3500 తీసుకుంటున్నారు. ఇవి కాకుండా జేఈ ఇతర అడ్వాన్స్ కోర్సుల కోసం పదివేల 500 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారు. పుస్తకాలను సైతం స్థానికంగానే విక్రయిస్తూ అదనంగా డబ్బు వసూలు చేయడం పట్ల విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. హాస్టల్ విద్యార్థుల విషయంలో మరింత అన్యాయం జరుగుతోందని విమర్శలు వస్తున్నాయి. హాస్టల్లో ఉండే వారి కోసం 30 వేల రూపాయలు దాకా ఫీజు వసూలు చేస్తున్నారు. అయితే విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞాపన మేరకు మరో 5000 తగ్గించి 25 వేల రూపాయలు దాకా కట్టించుకుంటున్నారు. ముందుగా రిజర్వేషన్ చేసుకోకపోతే మంచాలు దొరకవు అని డిమాండ్ క్రియేట్ చేసి విద్యార్థుల లో పోటీ పెంచుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన వారు పెద్ద ఎత్తున ఆయా సెంటర్లకు వచ్చి సీట్లను రిజర్వు చేసుకుంటున్నారు. ఎవరు ముందు వస్తే వారికి ముందుగా సీట్లు కేటాయిస్తామని ఫోన్ల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం చేరవేస్తున్నారు. సీట్లు బుకింగ్ కోసం ప్రత్యేకంగా కాల్ సెంటర్లు ఏర్పాటు చేసి, వారి ద్వారా విద్యార్థులను కళాశాలకు రప్పించుకుంటున్నారు. ఒక విద్యార్థిని చేర్పిస్తే పదివేల రూపాయలు వీరి కమిషన్ ఇస్తున్నారు. ఇంతే కాకుండా అడ్మిషన్లు పూర్తయ్యే వరకు నెలసరి జీతం పంపిణీ చేస్తున్నారు. నారాయణ కళాశాలలో అక్రమ అడ్మిషన్లను అడ్డుకోవడానికి విద్యార్థి సంఘాలు పలుమార్లు ప్రయత్నించిన వారిలో ఎటువంటి మార్పు రావడంలేదని సంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇదే తంతు జరుగుతోందని ఆరోపించారు.

అక్రమ అడ్మిషన్ల పై చర్యలు తీసుకోండి
జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్

మాట్లాడుతున్న పరమేష్

నారాయణ కళాశాలలో అక్రమంగా అడ్మిషన్లు చేపట్టడాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ ఖండించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనవసరంగా డిమాండ్ సృష్టించి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం అక్రమ అడ్మిషన్లపై పోరాటం చేస్తున్నప్పటికీ తమ పలుకుబడితో వ్యవస్థను చేతుల్లోకి తీసుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వేలాది రూపాయలు ఫీజు వసూలు చేస్తూ అనంతపురం లాంటి కరువు జిల్లాలో కాసుల పంట పండించుకుంటున్నారని అన్నారు. ముందస్తుగా అక్రమ అడ్మిషన్లు నిలుపుదల చేయకపోతే పెద్ద ఎత్తున కళాశాల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రాజీవ్ కాలనీ పంచాయతీలో టీడీపీకి 800 ఓట్లు మెజారిటీ వస్తుంది
మాజీ ఎంపీటీసీ టీడీపీ అబ్దుల్ రహీం

అబ్దుల్ రహీం

అనంతపురం రూరల్ మే 17 (ప్రభ న్యూస్) 2024 మే 13 న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం రూరల్ మండలం రాజీవ్ కాలనీ పంచాయతీలో గతంలో కంటే ఓటర్లు ఎక్కువ శాతం టిడిపి పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ సైకిల్ గుర్తుకు ఓటు వేశారని, వైసిపి కంటే టిడిపి పార్టీకి 800 వందల ఓట్లు మెజారిటీ వస్తుందని అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ గెలుపు ఖాయమని రాజీవ్ కాలనీ పంచాయతీకి చెందిన మాజీ ఎంపీటీసీ టిడిపి అబ్దుల్ రహీం తెలిపారు.

రేపు మోహిని ఏకాదశి పూజలు

అనంతపురం కల్చరల్, మే 17, (ప్రభ న్యూస్) నగరంలోని మారుతి నగర్ రుక్మిణి పాండురంగ స్వామి ఆలయంలో ఈనెల 19వ తేదీన మోహిని ఏకాదశి సందర్భంగా విశేష కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భావసార క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఉదయం 6:30 న జపము, 8:00 గంటల సంకీర్తనలు , అనంతరం శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి వారి నిజపాద స్పర్శ దర్శనం జరుగును. ఇస్కాన్ అనంతపురం ఆధ్వర్యంలో హరినామ నగర సంకీర్తన జరుగును. ఆసక్తి గల భక్తులందరూ ఈ నగర సంకీర్తనలో పాల్గొని స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

పంట రుణాలు రెన్యువల్‌కి రెవెన్యూ శాఖ సహకరించాలి
రైతు సంఘం నాయకులు

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

డీటీకి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

కనగానపల్లి మే17(ప్రభన్యూస్) మామిళ్ళపల్లి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు లో 2024 - 25 బురుణాల రెన్యువల్ చేయడంలో 1 -బి తో పాటు అడంగల్ కూడా కావా లని రెవిన్యూ రికార్డులు చిన్న చిన్న పొరపాటులు ఉన్నా కూడాబ్యాంకు మేనేజర్ లాయర్ నుంటి సెల్ఫ్ డిక్లరేషన కావాలని డిమాండ్ చేస్తున్నారు కనుక వీఆర్వో నుండి కాపీ తీసుకొని తా హసిల్దార్ అటెస్టిడ్డీపైన రెన్యువల్ చేయాలని అదే విధంగా 1 - బి కాపీ తోనే రెన్యువల్ చేయాలని వన్ బి రానిపక్షంలో విఆర్ఓ తోటి కాఫీ తీసుకొని రెన్యూవల్ కి సహకరించాలని కొరడం జరిగింది. అలాగే కనగానపల్లి మండల డిప్యూటీ తహసిల్దార్ వినితి పత్రము ఇవ్వడమైనది పంట బుణాల రెన్యువల్ కి వీఆర్వో లుప్రతి సచి వాలయాల్లో అందుబాటులో ఉండి వీఆర్వో కాఫీకి తహసిల్దార్ లేక డిప్యూటీ తహ సిల్దార్ ఆ కాఫీఇవ్వాలని పంటబుణాలరెన్యువల్ కి రెవిన్యూశాఖ సహకరిం చాల నిఅదేవిధంగా భారత ఎస్బీఐలో కూడా ఇదే సమస్యలు ఉండడంతో ఈ సమస్య లు సహకరించి రైతులకు సకాలంలో రుణాలు రెన్యువల్ చేయాలని మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వడమై నది సిపిఐ జిల్లా కమిటీ మెంబర్ బేలం మహదేవ్ ,సిపిఐ సాహాయ కార్యదర్శి బిమల్లికార్జునరైతు సంఘం అధ్యక్షుడు పశువుల నాగరాజు, సిపియం కార్యదర్శి కదిరప్ప రైతులు పాల్గొన్నారు.

FORM NO.14 {See Regulation 33(2)}
By Regd. A/D, Dasti failing which by Publication
OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2)
1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001.
DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
RC/667/2018 30-04-2024
Canara Bank (e-Syndicate Bank)
Versus
S Venkata Raghava And Another
To
(CD-1) Sri. S. Venkata Raghava, S/o S. Tikka Reddy, H. No. 9 121 A, Goothy Anathapur
(CD-2) Sri. Sulam Ramkrishnudu, S/o Ganganna, Prop: RK Godowns, Padakandla Village, Allagadda Mandal.
1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2) in OA/3877/2017 an amount of **Rs 14,73,458.00 (Rupees Fourteen Lakhs Seventy Three Thousands Four Hundred Fifty Eight Only)** along with pendentellite and future interest @ 10.75% Simple Interest Yearly w.e.f. 24.05.2018 till realization and costs of Rs 0 (Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **11/06/2024** at **10:30** a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: 30/04/2024
Sd/- Recovery Officer
Debts Recovery Tribunal Hyderabad (DRT 2)

క్రమం తప్పకుండా బీపీ పరీక్షించుకోవాలి

జెండా ఊపిరి ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో దేవి

అనంతపురం వైద్యం మే 17 (ప్రభ న్యూస్) వరల్డ్ హైపర టెన్షన్ డే సందర్భంగా శుక్రవారం డా.బి. దేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ర్యాలీని జెండా వూపి ప్రారంబించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా ఈ బి దేవి మాట్లాడుతూ.. అధిక రక్తపోటు లేదా హైబీపీను సైలెంట్ కిల్లర్ అని పిలుస్తారు. ఎందుకంటే ఇది వచ్చిన సంగతి కూడా వ్యక్తులు కనిపెట్టలేకపోవచ్చు. నిజానికి హైబీపీ కొన్ని లక్షణాలను చూపిస్తుంది. ఆ లక్షణాలపై అవగాహన లేక హైబీపీ బాగా ముదిరిపోయాకే దాన్ని గుర్తిస్తారన్నారు. హైబీపీ ఉంటే గుండె ఆరోగ్యం, స్ట్రోక్, మూత్రపిండాల వైఫల్యం వంటి వాటిని ప్రభావితం చేస్తుంది. మీ రక్త నాళాలలో పీడనం చాలా ఎక్కువగా ఉన్నప్పుడు (140/90 లేదా అంతకంటే ఎక్కు) అధిక రక్తపోటు కింద లెక్కేస్తారు. మీ రక్తపోటును క్రమం తప్పకుండా పర్యవేక్షించడం మీ జీవితంలో భాగం చేసుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారం, ఆల్కహాల్, పొగాకు మానేయడం, ఒత్తిడి లేకుండా జీవించడం వంటి వాటి అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. అధిక రక్తపోటుపై అవగాహన కల్పించేందుకే ప్రతి ఏడాది మే 17న వరల్డ్ హైపర్ టెన్షన్ డే నిర్వహించుకుంటారని తెలిపారు. అసంక్రమిత వ్యాధుల కార్యక్రమము అధికారి డా నారాయణస్వామి మాట్లాడుతూ.. అధిక రక్తపోటు కొన్ని రకాల లక్షణాలను చూపిస్తుంది. కొంతమంది ఆ లక్షణాలేంటో కూడా తెలియవు. అందుకే వ్యాధి ముదిరాకే వైద్యులు వద్దకు వెళుతున్నారని తెలిపారు . హైబీపీ లక్షణాలు ఏవైనా మీలో కనిపిస్తే తేలికగా తీసుకోకూడదు. అలస్యం చేయకుండా వైద్య సలహా తీసుకోండి. రక్తపోటును ముందుగానే గుర్తిస్తే వైద్యులను కలిసి తగిన మందులు వాడాలి. కార్యక్రమములో, ప్రోగ్రాం అధికారులు డా. సుజాత, డా. అనుపమ జేమ్స్, ఐ సి డి యస్. పి డి శ్రీదేవి ,డా మహేంద్రా , గిరిజా మనోహర్, పరి పాలనాధికారి ,డి యం ఓ ఓబులు. డెమో. ఉమాపతి ,త్యాగరాజ్ , గంగాధర్ ,యస్ ఓ. మహమ్మద్ రఫీ ,విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు ఆఫీస్ సూపరింటెండెంట్ అధికారులు, ఎన్ హెచ్ ఎం కార్యక్రమ సిబ్బంది. కిషోర్ ఫణి , ఎన్ సి డి .సిబ్బంది. జి . అంజినేయులు, ఫ్లోరోసిస్, ప్రేమ్ శ్రీరాములు.మౌనిక. శశికళ, ఆశాలు, ఏఎన్ఎం లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027
వేలం ప్రకటన
శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **29.05.2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లింపవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	103942510084	యం డి రెడ్డి	తండ్రి మద్దిపల్లి రెడ్డప్ప రెడ్డి	27 178 పరకువాండ్ల పల్లి పరకువాండ్ల పల్లి తనకల్ తనకల్ శ్రీ సత్యసాయి, ఆంధ్రప్రదేశ్ 27 178 పరకువాండ్ల పల్లి పరకువాండ్ల పల్లి తనకల్ తనకల్-515571	03/01/2024	1522449.59

వేలం తేది : 29.05.2024న మ॥03.00గం॥లకు
ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్